TELUGU

# Tina™ hCG

## ఒక్క స్టెప్ గర్భధారణ పరీక్ష

### ముందస్తుగా గుర్తించడం కొరకు సరళమైన ఇంటిలో ఉపయోగించే టెస్ట్

ఇన్‌విట్రో డయగ్నాస్టిక్ ఉపయోగం కొరకు మాత్రమే

## మీరు టెస్ట్ ప్రారంభించడానికి ముందు

- దయచేసి సూచనలను జాగ్రత్తగా చదవండి మరియు మీరు టెస్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నంత వరకు పౌచ్‌లో ఉండే ఫాయిల్‌ని తెరవవద్దు.
- దయచేసి కల్క్ మరియు పరిశుభ్రమైన డ్రై కంటైనర్‌ని సిద్ధంగా ఉంచుకోండి

## టెస్ట్ చేయడం

### దశ 1

చిన్న కంటైనర్‌లో మూత్రాన్ని సేకరించండి.



### దశ 2

Tina HCG పౌచ్‌ని కట్ చేసి తెరవండి, టెస్ట్ పరికరాన్ని (1) & శాంపుల్ డ్రాపర్ (2) తొలగించండి






### దశ 3

శాంపుల్ డ్రాపర్‌తో మూత్ర నమూనా సేకరించండి



### దశ 4

డ్రాపర్‌తో 2 చుక్కలను S వలే మార్క్ చేయబడ్డ శాంపుల్ పోర్ట్‌పై విడిచిపెట్టండి




## టెస్ట్ ఫలితాల కొరకు వేచి ఉండండి

పింక్ లైన్‌లు కనిపించడం ప్రారంభం అవుతుంది... ఫలితాలను చదవడానికి 5 నిమిషాలు వేచి ఉండండి




## ఫలితాలు చదవండి

### పాజిటివ్




ఒకవేళ మీరు 2 పింక్ కలర్ లైన్‌లు చూసినట్లయితే, మీకు పాజిటివ్ లైన్‌లు ఎంత ముదురుగా లేదా లేతగా ఉన్నాయనేది సంబంధం లేదు. మరింత సమాచారం కొరకు తరువాత పేజీలోని Q2ని చదవండి

### నెగిటివ్




'C' ప్రాంతంలో కేవలం ఒక్క పింక్ కలర్ లైను మాత్రమే ఉంది మరింత సమాచారం కొరకు తరువాత పేజీలోని Q3ని చదవండి

# ప్రశ్నలు మరియు సమాధానాలు

Q1 **నేను ఎంత ముందుగా టెస్ట్ చేయవచ్చు?**

మీకు పీరియడ్ తప్పిపోవడానికి ముందు 6 రోజుల నుంచి మీరు టెస్ట్ చేయవచ్చు (మీరు మీ పీరియడ్స్ ఆశించే రోజుకు 5 రోజుల ముందు) ఒకవేళ మీకు ముందస్తుగా పరీక్షించడం వల్ల నెగిటివ్ (గర్భం రాకపోవడం) ఫలితం కావొచ్చు, అయితే మీరు గర్భం ధరించే అవకాశం ఇంకా ఉండవచ్చు. మరింత సమాచారం కొరకు Q3 చూడండి.

Q2 **నా ఫలితం పాజిటివ్ నేను ఏమి చేయాలి?**

మీ గర్భధారణ గురించి, మీరు ఎటువంటి చర్యలు మరియు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనే దానిని చర్చించడానికి మీ వైద్యుడిని సంప్రదించండి మీ మరియు మీ బిడ్డ ఆరోగ్యాన్ని ధృవీకరించడం కొరకు ముందస్తు గర్భధారణ సంరక్షణ చాలా ముఖ్యం అని గుర్తుంచుకోండి.

Q3 **నా ఫలితం నెగిటివ్ దీని అర్థం ఏమిటి?**

మీ పరీక్ష నెగిటివ్ ఫలితాన్ని చూపించినట్లయితే, మీ మూత్రంలో ఎలాంటి గర్భధారణ హార్మోన్ (HCG) గుర్తించబడలేదు.
మీరు గర్భవతి కాకపోవచ్చు లేదా మీరు మీ రుతుచక్రం, గర్భధారణను తప్పుగా లెక్కించి ఉండవచ్చు హార్మోన్ లెవల్ గుర్తించడానికి తగినంత ఎక్కువగా ఉండకపోవచ్చు. మీకు ఫలితం గురించి ఖచ్చితంగా తెలియనట్లయితే, రుతుచక్రం తప్పిపోయిన మొదటి వారంలోగా మీరు తిరిగి టెస్ట్ చేయవచ్చు. మీకు ఇంకా నెగిటివ్ ఫలితం ఉండి, మీకు రుతుచక్రం ప్రారంభం కానట్లయితే, మీకు రుతుసరి రాకపోవడానికి ఇతర కారణాలు ఉండవచ్చు కనుక మీ వైద్యుడిని సంప్రదించాలి.

Q4 **టెస్ట్ ఎలా పనిచేస్తుంది?**

ఇది మీ మూత్రంలో చిన్నమొత్తంలో ఉండే గర్భధారణ హార్మోన్ HCG (హ్యూమన్ కోరియోనిక్ గోనాడోట్రోఫిన్)ని సైతం గుర్తిస్తుంది. గర్భధారణ మొదటి త్రైమాసికంలో HCG ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి చేయబడుతుంది.

Q5 **నేను నా ఫలితాన్ని ఎప్పుడు చదవాలి?**

5 నిమిషాలు వేచి ఉన్న తరువాత సాధ్యమైన వరకు వెంటనే టెస్ట్ ఫలితాన్ని చదవాలి. 5 నిమిషాల తరువాత టెస్ట్ ఫలితాలు చదవరాదు

Q6 **మద్యం తాగడం లేదా నోటి ద్వారా తీసుకున్న గర్భనిరోధకాలను ఉపయోగించడం వల్ల పరీక్షా ఫలితాలు ప్రభావితం అవుతాయా?**

మద్యం తాగడం వల్ల మీ టెస్ట్ ఫలితాలు ప్రభావితం కావు నోటి ద్వారా తీసుకునే గర్భనిరోధకాలు, పెయిన్ కిల్లర్లు, యాంటీబయోటిక్స్ లేదా హార్మోన్ థెరపీలు టెస్ట్ ఫలితాలను ప్రభావితం చేయవు మీ ఔషధాల్లో HCG ఉన్నట్లుగా మీకు స్పష్టంగా తెలియనట్లయితే మీ వైద్యుడిని సంప్రదించండి.

Q7 **నేను తాగే నీరు ఫలితాన్ని ప్రభావితం చేస్తుందా?**

నీటితో సహా అధికంగా ద్రవం తీసుకోవడం వల్ల మీ మూత్రం పలుచన అవుతుంది, దీని వల్ల ప్రస్తుతం ఉన్న తఅఉ మొత్తం సరిగ్గా గుర్తించబడదు.
టెస్టింగ్‌కు ముందు మీరు ఎక్కువగా నీరు తాగరాదు.
టెస్టింగ్‌కు ఉదయంపూట మూత్రం సిఫారసు చేయబడుతుంది.

- **ముందస్తు జాగ్రత్తలు:**
  పరికరాన్ని విప్పదీయవద్దు.
  ఈ పరికరం యొక్క ఏదైనా కాంపోనెంట్‌ని తినవద్దు, ఒకవేళ ప్రమాదవశాత్తు తిన్నట్లయితే, వైద్య సాయం పొందండి.
  గడువు తేదీ దాటిన తరువాత టెస్ట్‌ని ఉపయోగించవద్దు.
  పిల్లలకు అందుకుండా ఉంచండి.
  పౌచ్ పాడైపోయినట్లయితే టెస్ట్ పరికరాన్ని ఉపయోగించవద్దు.
  మీ టెస్ట్ ఫలితాలకు సంబంధించి మీ వైద్యుడిని సంప్రదించండి.

- **టెస్ట్ దోషాలు:** చెల్లుబాటుకాని ఫలితం
  టెస్టింగ్ చేసిన 5 నిమిషాల్లోపు ఫలిత విండోలో 'T' లైను కనిపించినప్పటికీ 'C' లైను కనిపించకపోతే, టెస్ట్ పనిచేయలేదు.
  కొత్త **Tina HCG** పరికరం ఉపయోగించి మళ్లీ టెస్ట్ చేయండి.




0621/VER-01


తయారీదారులు: **Viola Diagnostic Systems**
A Division of Tulip Diagnostics (P) Ltd
Plot No. 33, Sector-3, I.I.E. SIDCUL, Pantnagar, U. S. Nagar, Uttarakhand - 263 153. INDIA
**Regd. Office:** Gitanjali, Tulip Block, Dr. Antonio Do Rego Bagh, Alto Santacruz, Bambolim Complex P.O., Goa - 403 202, INDIA.
**For Consumer queries** : Contact Manager , Customer Care. Phone No. 0832-2458546-51.

EC REP
CMC Medical Devices & Drugs S.L.,
C/ Horacio Lengo No. 18
CP 29006, Malaga, Spain